గతాన్ని ఆమె స్మృతిలోకి తెచ్చుకుంది. ఆమె ప్రశంసకి రఘు ముఖం కొంచెం యెర్రబారింది. విషయాన్ని మారుస్తు అత నన్నాడు-'మీ నాన్న గారు ఇంట్లో లేరా ?''

''ఉన్నారండీ. నాన్నగారు ఫోనుదగ్గిర పీఠం వేసేశారు.''

''ఫోను దగ్గిరా ? ఎందుకు ?''

''మీకు తెలియదా ? నాన్నగారు ఎం. పి. కాబోతున్నారండోయ్. ఓట్లు లెక్కపెడ్తున్నార్ట. ఇప్పటిదాకా నాన్నగారిదే మెజార్టీట.''

ఆమె సంబరపడుతూ గబగబా అనేసింది. కాని, రఘు ఆ విషయంపట్ల అంత ఆసక్తి చూపకుండా, ''అలాగా ?'' అనిమాత్రం అన్నాడు.

''అన్నట్టు మీ దేవూరండీ ?'' రేఖ అడిగింది.

''ఈ తాలూకాలోనే కొత్తపాలెం.''

''మీవూరుకూడా మా నాన్నగారి నియోజకవర్గంలో దేకదండీ ! మరి తెలియనట్టు మాట్లాడతారేం ? మమ్మల్ని పూర్తిగా మర్చిపోయినట్లేనన్నమాట.

ఆమె చిన్నబుచ్చుకున్నట్టు రఘు కనిపెట్టాడు. ''అదికాదండీ. రాజకీయాల్లో నాకంత అభిరుచిలేదు. మీ నాన్నగారు అభ్యర్థిగా నిలబడ్డారని నాకు తెలుసు. ఇవాళ ఓట్లు లెక్కపెడ్తారనేవిషయం నాకసలు గుర్తే లేదుసుమండీ.''

''అదేమిటండీ ? ఈ రోజుల్లో ఎవరి నోటవిన్నా ఎలక్షన్లగొడవలేకదా ! ఎం. ఏ. ప్యాసై, అన్నివిషయాలూ తెలుసుకునీ, మీరు దేశంసంగతి ఏమీ పట్టించుకోటం లేదన్నమాట !''

రఘు నవ్వాడు.

''బాగుంది. ఆ అవకాశం నాయకులు మనదాకా రానిస్తారా ?''

''నాయకుల్ని అడి పోసుకుంటారేమండీ'' మీరంతా ఓట్లిస్తే వాళ్లు నాయకులయారా, లేక వాళ్ళంతట వాళ్ళే సింహాసనమెక్కి నేతలమని ప్రకటించుకున్నారా ?''

Viswa Shanthi Reading Room,
Mirzaguda, Hyderabad-17.

